జూరాల

12 గేట్లు ఎత్తివేత

- ఐదు యూనిట్లలో విద్యుదు ఉత్పత్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి లక్ష 65 వేల క్యూసెక్కుల వరద వస్తోందని, లక్ష 49వేల 979 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు పిజెపి అధికారులు తెలిపారు. ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా 27,349 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి పెరుగుతోంది. నెట్టెంపాడు 750 క్యూసెక్కులు, కోయిలసాగర్‌కు315 క్యూసెక్కులు, 750క్యూసెక్కులు ప్యానల్కో 1200 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 1250, కుడి కాలువకు 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 9.657 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 6.550 టిఎంసిల నీరు నిల్వ ఉంది.

వినతితో వినట్లే.. పోరాడాలి

- 42 శాతం బిసి రిజర్వేషన్లపై అన్ని పార్టీలు కలిసి పనిచేయాలి
- సామాజిక న్యాయానికి బిజెపి వ్యతిరేకి
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టం తేవాలి : జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"కేంద్రంలోని బిజెపి.. సామాజిక న్యాయానికి వ్యతిరేకి. అందుకే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై అడ్డుపడుతోంది. కేంద్రానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా.. వినిపించుకోవడం లేదు.. వినతులతో పనులు కావు.. పోరాడాలి" అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ స్పష్టంచేశారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఆందోళనలకు సిద్ధమైతేనే కేంద్రం దిగొస్తుందని అన్నారు. బిజెపికి ఎనిమిది మంది ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగమూ లేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బిసి రిజర్వేషన్లపై చట్టం చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి తీరుతో దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దాని స్థానంలో మనువాదం తీసుకురావాలని చూస్తోందని, మనువాదంతో కులవ్యవస్థ, అసమానతలు, దోపిడీ వ్యవస్థ పెరిగే ప్రమాదం ఉందన్నారు. లౌకికత్వాన్ని కాపాడేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రప్రభుత్వ హామీల అమలు ఏది?

రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని జాన్‌వెస్లీ అన్నారు. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని అమలుచేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంతో నిరుద్యోగ జేఏసీ చేపట్టిన ఆందోళనకు సిపిఎం మద్దతు తెలుపుతుందని తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షల మంది కుటుంబాలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేవని.. కానీ ప్రభుత్వం ఏడాదికి 4.5 లక్షల కుటుంబాలకే ఇండ్లు కేటాయిస్తే.. మిగతా వారికి ఎప్పటి వరకు ఇస్తారని ప్రశ్నించారు.

రెండు నెలలు బస్తీబాట

గ్రామాల్లో, బస్తీల్లో నెలకొన్న స్థానిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో రెండు నెలల పాటు బస్తీ బాట నిర్వహించనున్నట్టు జాన్‌వెస్లీ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.రమణ, వెంకట్రాములు, ప్రసాద్, నూర్జహాన్, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి రానున్న ఆప్ నేత ప్రియాంక కక్కర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ అధికార ప్రతినిధి, తెలంగాణ ఇన్ ఛార్జి ప్రియాంక కక్కర్ తొలిసారిగా రాష్ట్రానికి రానున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బుర్ర రాము గౌడ్ తదితరులు ఆమె పర్యటన వివరాలు వెల్లడించారు. ప్రియాంక కక్కర్ మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. పార్టీ కార్యకర్తలతో దేశ, రాష్ట్ర రాజకీయాలను సమీక్షించనున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పట్టుకోసం దిశానిర్దేశం చేయనున్నారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో విద్య, వైద్యరంగాల్లో తీసుకొచ్చిన సంస్కరణలను ఆమె వివరించనున్నారు.

యూరియా కేటాయింపులు, సరఫరాపై అవగాహన పెంచుకోండి

బిజెపి నేతలకు మంత్రి తుమ్మల హితవు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరాపై అవగాహన పెంచుకోవాలంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీజేపీ నేతలకు సూచించారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా వారు మాట్లాడుతున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలకు మంత్రి కౌంటరిచ్చారు. రామచంద్రరావు ఒక జతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలకు రైతులు పట్ల నిబద్ధత లేదని తెలిపారు. వారి విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదంటూ ఎన్నిసార్లు తాను విన్నవించినా...రామచందర్‌రావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిఎస్‌టి ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి

- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి)ల ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వాణిజ్య పన్నుల శాఖపై సిఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని సూచించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించి అనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సెంటర్ నిర్వహణలో ఏఐను వినియోగించుకోవాలని తెలిపారు. జిఎస్‌టి, ఇతర పన్నుల విషయంలో పొరుగు రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమీక్షలో సిఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, వాణిజ్య పన్నుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వ్యవసాయ అభివృద్ధిలో ఎఫ్‌పిఒల పాత్ర కీలకం

- డా|| సి సుధారాణి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రామీణ వ్యవసాయ రంగ అభివృద్ధిలో ఎఫ్‌పిఒల పాత్ర కీలకమని తాండూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా|| సి.సుధారాణి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అగ్రి హబ్ తాండూర్ లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబెటర్ ఆధ్వర్యంలో ఎఫ్‌పీఓ డైరెక్టర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులను వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చేయడం, గ్రామీణ వ్యవసాయ రంగంలో నూతన వ్యాపార అవకాశాలకు తోడ్పాటుపై వివరించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సమూహ నిర్మాణం, సమిష్టి మార్కెటింగ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబెటర్ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ డా|| సి సుధాకర్, టిఆర్‌విటి కోఆర్డినేటర్ డా.టి.రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయి వ్యవసాయ వ్యాపార అవకాశాలు, విలువ జోడింపు శృంఖలాలు ప్యాకెజింగ్, బ్రాండింగ్, డిజిటల్ మార్కెటింగ్ అంశాలపై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే వాస్తవ సమస్యలపై ప్రశ్నలు, సమాధానాల రూపంలో చర్చలు జరిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారాలను ప్రారంభించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. శిక్షణ, మద్దతు విధానాలపై వివరించారు. కాగా, ఈ వర్క్‌షాప్‌లో అనేక పరస్పర చర్చలు, వాస్తవిక ఉదాహరణలు, విజయం సాధించిన ఎఫ్‌పిఒల మోడళ్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు యమున, భారతి, స్వాతి, జిల్లాలోని ఎఫ్‌పిఒల డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పంద్రాగస్టు రోజు ఉదయం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పిస్తారని, అనంతరం గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను సూచించారు. అగ్నిమాపక భద్రతా సిబ్బంది అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో డిజిపి జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుని వ్యాఖ్యలు హాస్యాస్పదం

- లౌకిక శక్తులు ఏకమై.. మతోన్మాదాన్ని నివారించాలి : తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని

ఖమ్మంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలు కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్న చందంగా ఉన్నాయని, సిపిఎంను బిజెపిలో విలీనం చేయమనడం హాస్యాస్పదంగా ఉందని, పగటి కలలు మానుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హితవు పలికారు. ప్రమాదకరమైన బిజెపి మతోన్మాదాన్ని లౌకిక శక్తులు ఏకమై నివారించాలని పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని జీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నాయకులు మోరంపుడి పాండు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. బీహార్‌లో ఓడిపోతామనే భయంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.. ముస్లిం, క్రిస్టియన్లను పాక్, బంగ్లాదేశీయులుగా పేర్కొంటూ ఓట్లను తొలగించిందని విమర్శించారు. 60 లక్షల ఓట్లు తొలగిస్తే తాము పోటీ చేసి ఏం లాభమని, పోటీ చేయడం లేదని, ఎలక్షన్లను బైకాట్ చేస్తున్నట్టు తేజస్వి యాదవ్ ప్రకటించారని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టారని, దీన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఇండియా, బ్రిటిష్ వ్యాపార ఒప్పందం, జీరో టారిఫ్ మన దేశ ఉత్పత్తిదారులను తీవ్రంగా నష్టపరుస్తుందని అన్నారు. అక్కడ సబ్సిడీపై వస్తువులను తయారు చేసి తక్కువ ధరకు భారత్‌లో విక్రయిస్తారని, స్థానికంగా తయారు చేసిన వస్తువులకు గిట్టుబాటు ధర లభించదని, ఉత్పత్తిదారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అణిచివేత ధోరణిని అవలంబిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫమైందన్నారు. స్థానిక ఎన్నికల ముందు కొద్దిగా నిధులు విడుదల చేసి పథకాలు అమలు చేస్తున్నట్టు రుచి చూపిస్తున్నారని విమర్శించారు. అరకొర నిధులు విడుదల చేయడం వల్ల పథకాలు ఏవీ పూర్తయ్యే అవకాశం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు బేస్‌మట్టం స్థాయిలోనే ఆగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు గ్రామాల్లోని సమస్యలపై పోరాడుతూ పార్టీని పటిష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చల్లమాల విఠల్‌రావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ రావు, నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, గాయం తిరుపతిరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, జాజిరి జ్యోతి, మిట్టపల్లి నాగమణి, పి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- పెండింగ్‌లో రూ.8158 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ : నాగరాజు
- 'సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ- ప్రభుత్వ విద్యాపరిరక్షణ' యాత్ర ప్రారంభం

సైకిల్ యాత్రలో విద్యార్థులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ల సంరక్షణ- ప్రభుత్వ విద్యాపరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రను బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఆయన ప్రారంభించారు. ఈ యాత్ర ఆగస్టు ఆరు వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగనుంది. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8158 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయి బిల్లులు సకాలంలో విడుదల చేయకపోవడంతో ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ హాస్టల్, గిరిజన గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు పిట్టలా రాలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం ప్రత్యేక కమిటీ వేసి విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్రల ద్వారా విద్యార్థుల దగ్గరికి వెళ్లి స్వయంగా సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తుందన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారమయ్యేందుకు భవిష్యత్‌లో సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు, విద్యార్థులు సైదా నాయక్, కుంచం కావ్య, కోరే రమేష్, బుకింగ్ వేంకటేష్, మరుపాక కిరణ్, ముస్కు రవీందర్, స్పందన, సిరి, జగదీష్, జగన్ నాయక్, వీరన్న, రాకేష్, సాయి, నవదీప్, ప్రణయ్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి, అక్కినేని అమల తదితరులు

వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు

- ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ : మంత్రి వివేక్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందిన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడంతో పాట. ఆర్థిక సహకారం అందిస్తామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు. రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏటా కేటాయిస్తున్న 3,500 ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అక్రమ రవాణాకు సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్‌ను (8069 434343) ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని, కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL AND SMALL CAUSES JUDGE, AT BANGALORE (SCCH-02)

M.V.C. No. 2974/2022

BETWEEN : Sri. Nagarajachar @ Nagaraj B.J ...Petitioner

AND : The Manager, M/s. Edilweiss General Insurance Company Co. Ltd., & Anr. **...Respondents**

PROPOSED RESPONDENT No. 3

Sri. G. Harikrishna, S/o. not known, major, R/at: Plat No.292, KLRS Vijaya Nagar, Medchal, Hyderabad, Telangana-501401.

NOTICE TO PROPOSED RESPONDENT No. 3

Whereas, the petitioner above named has filed the claim petition against you and other respondents for compensation. That you are the owner of the vehicle bearing Creta Hundai 1.6 VTV Auto SXBS Car bearing Reg. No. TS-07, GH8904 the accident was took place on 19-03-2022 at about 3:40 PM., the petitioner was move towards Chikkasanne from Doddasanne in the TVS motor cycle bearing Reg. No. KA-43, U-8640, when he reach at Chikkasanne Gate, BB Road Devanahalli the driver of the Creta Hundai car came from Devanahalli side in a rash and negligent manner and caused the accident due to which the petitioner was sustained grievous injuries and has filed the above petition for compensation.

Take notice that the above case stand posted on **01-09-2025** before the court of Motor Accident Claim Tribunal and Small Causes Judge, at Bangalore (SCCH:02) for your appearance fixed on that day at 11:00 AM in person or through your duly authorized pleader to answer the claim, failing which, the petition will be decided in your absence.

Given under my hand and seal of the court, this 29th day of July 2025.

By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.

Advocate for petitioner :
N.M. Manjunath, Advocate
Sulibele Road, Devanahalli Town.

IN THE COURT OF THE SMALL CAUSES JUDGE AND MACT AT BANGALORE

MVC No. 5928/2024

PETITIONER : RAHUL MITRA S/o Tarun Mitra Aged about 39 years, R/at: 164/1, Canal Street, Lake Town, South Dumdum (M), North Bengal-700048.

RESPONDENTS : 1. THE NEW INDIA ASS CO LTD, 3rd party claims hub No. 9/2, Mahalakshmi Chambers, M G Road, Bangalore
2. M/s. MAHI TRANS SOLUTIONS

NOTICE TO RESPONDENT No. 2

M/s. MAHI TRANS SOLUTIONS PROP: Veeramallu Lakshmi Priyanka, At: Survey No. 449, Bowrampet, Bachuoally, Medchal, Malakajgiri, Hyderabad-500036. (The owner of the bus Bearing Reg.No. NL-01-B-3114)

Take notice that the petitioner have filed the above claim petition against the respondents, claiming compensation of Rs.4,05,00,000/- (Rupees Four Crores and Five Lakhs only) for the injuries sustained by him in the road traffic accident, dated: 17.06.2024 at about 06:00 P.M, Near HP Petrol Bunk, St. John's Junction, Hosur Road, Bangalore City, by offending bus Reg.No. NL-01-B-3114. The Respondent No.2 above named is hereby directed to appear before this Hon'ble Court either in person or through the pleader **on the 16th day of September 2025** before the S.C.C.H-09, Small Causes Court at 11.00 a.m. to defend the above case, failing which the matter will be determined as Ex-parte.

Given under my hand & seal of the court on this 23rd day of July 2025.

By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.

Advocate for Petitioner : **C K LOKESH**
No. 39/2, 3rd Floor, ASVNV BHAVAN,
Opp. SBI, K G Road, Bengaluru-560009.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-10)

MVC No. 822/2022
C/W
MVC No. 823/2022

BETWEEN: Manjunath G.A & Others in MVC No. 822/2022

And Manikantan Muniraj in MVC No. 823/2022 **...Petitioners**

AND: Royal Sundaram Alliance Gen. Insurance Co. Ltd, and another in both cases Respondents

Respondent No.3 in both cases

Mohammed Abdul Waheed, S/o M.D. Sabeer Pasha, No.7/137, Abdul Kalam Nagar, Maralu, Mehaboob Nagar, Telangana.

Whereas the petitioner has filed the above claim case seeking compensation of Rs. 1 Crore in MVC 822/2022 for the death of one Mr. Ajay Kumar G.M and Rs. 50 Lakh in MVC No. 823/2022 for the injury sustained by Mr. Manjunath in a RTA dated 18.02.2021 at about 11.10 pm. Caused by your Vehicle Lorry Bearing Reg. No. AP.27.X.2617, Near Chikkasanne Gate, BB Road, Devanahalli Taluk, Bangalore You are hereby summonsed to appear on **21/08/2025** at **11:00 AM.** Before SCCH-10 this Hon'ble Tribunal, either personally or through an Advocate, failing which the matter will be decided ex-parte.

Given under my hand and the stamped by this Hon'ble Tribunal on this 19/07/2025

by order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru

M.G. Raghavendra, Advocate
No.21/2, 1st Floor, 1st Main,
Opp. Indian overseas Bank,
Gandhinagar, Bangalore.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

IA No : 289/2025
IA No : 290/2025
IA No : 291/2025 in
FD పిటిషన్ నెం.463/2002
O.S. No:67/1992

దేవరంపాటి వినోద్ కుమార్ మరియుఒకరు .....పిటిషనర్లు

మరియు

దేవరంపాటి వెంకయ్య మరియు వగైరాలు ... రెస్పాండెంట్లు

To

R7) దేవరంపాటి శ్రీనివాసరావు,
తండ్రి వెంకటేశ్వర్లు, డోర్ నెం. 11-14-160/13/A
సిరి నగర్, LBనగర్,చింతలకుంట,
కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

పై తెలిపిన ఫైనల్ డిక్రి పిటిషన్ నందు రెండో ప్రతివాది అయిన దేవరంపాటి వెంకటేశ్వర్లు మరణించినందున దరిమీలా అతని కుమారుడైన మిమ్ములను ప్రతివాదులుగా చేర్చుట కొరకు పై తెలిపిన పిటిషన్ లను దాఖలు పరచగా, గౌరవ కోర్టు వారు మీకు నోటిసులు పంపిననూ మీకు ముట్టనందున మీకు నోటీసును పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా కోర్టు వారు ఆదేశించుచూ తేదీ11-08-2025కు వాయిదా వేసియున్నరు కావున మీరు సదరు తేదీన ఉదయం 10.30గంటలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలయును లేనియెడల. మీ పరోక్షమున పిటిషన్లను తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శిరిగిరి సరళ
పిటిషనర్ల తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

రాష్ట్రపతి ఆమోదించకుంటే న్యాయ పోరాటం చేయరెందుకు? : కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం పంపించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించకుంటే న్యాయ పోరాటం ఎందుకు చేయడం లేదు? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆమె బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 4న ఉదయం 10 గంటల నుంచి ఆగస్టు 7న ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా కవిత వెల్లడించారు. తెలంగాణ జాగృతి, యుపిఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నానని తెలిపారు.. బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు చిత్తశుద్ధి లేదని ఆమె మండిపడ్డారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదనీ, పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కవిత చేపట్టబోయే దీక్షకు అనుమతివ్వాలని జాగృతి నాయకులు సెంట్రల్ జోన్ డిసిపికి దరఖాస్తు అందజేశారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం చేస్తున్న దీక్షకు అనుమతి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

పులిచింతల ప్రాజెక్టుకు భారీగా వరద

- ఎనిమిది గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొత్తం గేట్లను ఎత్తి నీరు విడుదల చేస్తుండటంతో పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, బుధవారం 40.913 టీఎంసీలకు చేరింది. పూర్తి నీటి మట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 171.78 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 3,00,652 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్ ఫ్లో 2,06,837 క్యూసెక్కులుగా నమోదయింది. ఎనిమిది రేడియల్ క్రస్ట్ గేట్లను మూడు మీటర్లు ఎత్తి 1,88837 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు, ప్రాజెక్టు ఎడమ వైపున ఉన్న తెలంగాణ జెన్‌కో ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 17,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్రం సామర్థ్యం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

పాఠశాల సమీపంలో గ్యాస్ గోదాం వద్దు

- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌కు హెచ్ఆర్‌సి ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాఠశాల, నివాసిత ప్రాంతాల మధ్య ముప్పు వాటిల్లే ప్రమాదమున్న గ్యాస్ గోదాముల వంటి వాటిని ఏర్పాటు చేయడం తగదని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సి) వ్యాఖ్యానించింది. భద్రాచలం పట్టణంలో నివాసిత ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాల సమీపంలో హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ ఉందని, అది ప్రమాదకరంగా మారే అవకాశముందని అక్కడి అశోక్ నగర్‌కు చెందిన కామ అనిల్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. 2021 ఏప్రిల్ 6న ఆయన ఆర్‌డిఒకు, ఆగస్టు 5న భద్రాచలం తహశీల్దార్‌కు గోడౌన్‌ను తరలించాలని విన్నవించారు. 2022 ఫిబ్రవరి 25న సంబంధిత జిల్లా కలెక్టర్‌ను కోరారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఆయన హెచ్ఆర్ సీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమిషన్ పరిశీలించి కలెక్టర్‌ను తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పాఠశాలలు, నివాస ప్రాంతాల మధ్య ఇటువంటి ప్రమాదకర గోడౌన్ల నిర్వహణ ప్రజల జీవించే హక్కును (ఆర్టికల్ 21) ఉల్లంఘించడమేనని కమిషన్ పేర్కొంది. ఇలాంటి ప్రాంతాల్లో ప్రమాదకర పదార్థాల నిల్వ ప్రజల ప్రాణభద్రతకు ముప్పుగా నిలుస్తోందని స్పష్టం చేసింది. రెండు నెలల్లోపు సంబంధిత అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ కేసును ముగించింది.

'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒకే వేతనం

- తొలగించిన వారిని పున: నియమించడంపై పరిశీలించండి
- ఇతర సమస్యల పరిష్కారంపైనా దృష్టి సారిస్తాం
- ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశంలో మంత్రి డాక్టర్ సీతక్క

సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లందరికీ ఒకే వేతనం అమలు చేయాలని అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఫీల్డు అసిస్టెంట్లతో మంత్రి సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ...నాలుగు కేటగిరీలుగా వేతనాలిచ్చే పద్ధతి సరిగాదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 7111 మంది ఫీల్డు అసిస్టెంట్లందరికీ సమాన వేతనం అమలు చేయాలని ఆదేశించారు. గతంలో వారికిచ్చిన హామీ మేరకు సర్క్యులర్ 4779ని రద్దు చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఆ సర్క్యులర్ ద్వారా తొలగించిన ఎఫ్ఏల పునర్నియామకం సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. మండలాఫీసుల్లో ఉపాధి హామీ విభాగంలో పనిచేస్తున్న 540 మంది ఎంసిసి అటెండర్ల జీతాలను వారి బ్యాంకు ఖాతాల్లోనే జమచేయాలని సూచించారు. ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులుగా మార్చే అంశం, వేతనాల పెంపు, తదితర న్యాయ, ఆర్థికపర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి భారీ కోతలు పెట్టడం వల్ల రాష్ట్రాలు నష్టపోతున్నాయనీ, ఫీల్డ్ అసిస్టెంట్ల జీత భారం పూర్తిగా రాష్ట్రంపై పడుతున్నదని చెప్పారు. బదిలీలకు అనుమతిస్తున్నట్టు ప్రకటించారు. గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేస్తామనీ, హెల్త్ కార్డులు మంజూరీ చేస్తామని ప్రకటించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల ఎక్స్ గ్రేషియాను రూ. రెండు లక్షల నుంచి రూ. పది లక్షల వరకు పెంపు, ఉపాధి కూలీల హాజరు నమోదు కోసం ఫీల్డ్ అసిస్టెంట్లకు మొబైల్ ఫోన్ల మంజూరు అంశాలను క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. వేతన సవరణ, ఆరోగ్య భద్రత, బదిలీ అవకాశాలు, బీమా కల్పన వంటి పలు కీలకాంశాలను పరిష్కరించిన మంత్రి సీతక్కకు ఫీల్డు అసిస్టెంట్లు కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేశారు.

వాణిజ్య పన్నుల శాఖలో రూ.100 కోట్లు మోసం

- రూ.33.20 కోట్లు ట్యాక్స్ క్రెడిట్ పొందిన కీషాన్ ఇండస్ట్రీస్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలో భారీ మోసం బయటపడింది. సరుకులు రవాణా చేయకుండానే అందుకు సంబంధించి బిల్లులు జారీ చేస్తూ పెద్ద ఎత్తున మోసానికి పాల్పడినట్టు అధికారులు గుర్తించారు. హైదరాబాద్ లోని కీషాన్ ఇండస్ట్రీస్ ఎల్ఎల్‌పీ కంపెనీ పన్నులు చెల్లించకుండానే అక్రమాలకు తెరలేపింది. సంస్థ చేస్తున్న మోసాలను పసిగట్టిన అధికారులు హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయం, సికింద్రాబాద్‌లోని బన్సీలాల్‌పేట్ గోదాం, మెదక్ జిల్లాలోని కలకల్ ఆటోమోటివ్ పార్క్, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల్లోని తయారీ యూనిట్లపై ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం సంస్థ సరుకులు తరలించకుండా భారీ విలువ కలిగిన కాపర్‌కు సంబంధించి ట్యాక్స్ బిల్లులు జారీ చేసినట్లు గుర్తించారు. ఖాళీ వాహనాలను తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పంపించగా, డాక్యుమెంట్లలో మాత్రం భారీ సరుకుల రవాణా జరిగినట్టు చూపించారు. మోసపూరిత బిల్లుల మొత్తం విలువ రూ. 100 కోట్లకు పైగా ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ మోసం జాతీయ రహదారి టోల్ గేట్ డేటా విశ్లేషణ ద్వారా వెలుగులోకి వచ్చింది. వాహనాలు తిరగని పరిస్థితిలోనూ, ఈ-వే బిల్లులపై వాటిని సరుకులతో వెళ్ళినట్టు చూపారు. సంస్థ సుమారు రూ.33.20 కోట్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను నకిలీ లావాదేవీల ద్వారా పొందినట్టు కనుగొన్నారు. ఇది తెలంగాణలో కనుగొన్న కొత్త రకం జిఎస్‌టి మోసంగా భావిస్తున్నారు. పన్ను ఎగవేతలో ఓ కొత్త, ప్రమాదకర ధోరణిని సూచిస్తోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల సందర్భంగా అధికారులు ఖాతా పుస్తకాలు, రిజిస్టర్లు, హార్డ్ డిస్కులు, సిసిటివి ఫుటేజ్ తదితర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. సంస్థ డైరెక్టర్లు వికాష్ కుమార్ కీషాన్, రజనీష్ కీషాన్‌పై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు హైదరాబాద్‌లోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) డిసిపికి ఫిర్యాదు చేశారు.

కెజిబివి ఉద్యోగులకు వెయిటేజీ!

- డిఎస్‌సిలో పదిశాతం మార్కులివ్వాలని విద్యాశాఖ ప్రతిపాదన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి)లతోపాటు సమగ్రశిక్ష పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యూఆర్ఎస్)లలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెయిటేజీ ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తున్నది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మార్కులకు డిఎస్‌సిలో 20 శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే. దీంతో కెజిబివి, యుఆర్ఎస్ ఉద్యోగులకు డిఎస్‌సిలో పది శాతం వెయిటేజీ కల్పించాలని విద్యాశాఖ భావిస్తున్నది. టెట్, ఈ వెయిటేజీ కలిపి 30 శాతం అవుతుంది. డిఎస్‌సి రాతపరీక్షల్లో వచ్చిన మార్కులు, ఈ వెయిటేజీ ఆధారంగా ఉపాధ్యాయ కొలువులకు ఎంపిక ప్రక్రియ ఉంటుంది. అయితే స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి సంబంధించి ప్రస్తుతం పనిచేస్తున్న వారికి 20 శాతం వెయిటేజీ ప్రభుత్వం కల్పించింది. దాన్ని వ్యతిరేకిస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు 20 శాతం వెయిటేజీ ఇవ్వడం సబబేనని తీర్పునిచ్చింది. దీంతో కెజిబివి, యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులకూ వెయిటేజీ ఇవ్వాలని విద్యాశాఖ ప్రతిపాదనలను రూపొందించి ప్రభుత్వానికి పంపించింది. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముంది.

ముంచుకొస్తున్న ముంపు

- కుప్పకూలిన రిటర్నింగ్ వాల్‌ని సందర్శించే తీరికలేదా?
- ముంపుపై స్పందించకుంటే కాంగ్రెస్, బిజెపికి గుణపాఠం తప్పదు : సిపిఎం

యాత్రలో మాట్లాడుతున్న మచ్చ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - హైదరాబాద బ్యూరో

ఓ వైపు ముంపు ముంచుకొస్తున్నా కాంగ్రెస్ పాలకులు మేల్కొనకుండా మీనమేషాలు లెక్కపెట్టడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలానికి వచ్చే ముంపుపై అఖిలపక్షాన్ని కలుపుకొని కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ వైపు భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ముందు ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపి రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. బుధవారం సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కరకట్ట రక్షణ, పోలవరం ముంపు అధ్యయన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. కరకట్ట రక్షణ గోడ కూలి నెలరోజులవుతున్నా తాజా, మాజీ ఎమ్మెల్యేలు గాని, ఎంపి, మంత్రులు గాని సందర్శించకుండా పదవుల కోసం కొట్టుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పట్టణంలోని శివారు కాలనీలకు ముంపు ప్రమాదం ముంచుకొస్తున్నా ప్రజాప్రతినిధుల్లో ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపడం ద్వారా రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం దక్కుతుందన్న విషయం తెలిసినప్పటికీ విభజన పేరుతో చిచ్చురేపి ఇప్పుడు రామయ్య భూములపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. కరకట్ట నిర్మాణానికి రూ.2000 కోట్ల నిధులు కేటాయిస్తామని చెప్పి ఇక్కడ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి కలిగే ముంపునకి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలే బాధ్యత వహించాలని స్పష్టంచేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ముంపు అధ్యయన యాత్ర పేరుతో కుప్పకూలిన రక్షణ గోడ నుంచి సుభాష్ నగర్ ప్రాంతం వరకు పర్యటన నిర్వహించి లోతట్టు ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యలను చర్చించామని అన్నారు. సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, లేని పక్షంలో ఆగస్టులో గోదావరి వరద రూపంలో పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఈ యాత్రకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో మెడికో ఆత్మహత్య

- కమిటీ వేసి విచారణ చేపడతామన్న డైరెక్టర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ విద్యార్థి సాహిల్ చౌదరి (19) బుధవారం హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌కు చెందిన సాహిల్ చౌదరి ఉదయం తోటి విద్యార్థులతో కలిసి ఉదయం టిఫిన్ చేశాడు. క్లాస్ రూంకి వెళ్లే సమయంలో హాస్టల్ గదికి వెళ్లాడు. తన రూంలో ఫ్యాన్‌కు డోర్ కర్టెన్‌తో ఉరేసుకున్నాడు. క్లాస్ సమయం అవుతుండడంతో తోటి స్నేహితులు బయటకు రమ్మని డోర్ ఎంత కొట్టినా తీయకపోవడంతో కిటికీలోంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే డోర్ పగులగొట్టి సాహిల్‌ను ఎంఐసియుకు తరలించారు. వైద్యులు సిపిఆర్ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే విద్యార్థి మరణించినట్టు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న టూటౌన్ సిఐ కరుణాకర్‌రావు, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. జైపూర్‌లోని విద్యార్థి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సాహిల్ ఆత్మహత్యతో వైద్య కళాశాల ప్రాంగణమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. తోటి స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, కమిటీ వేసి కారణాలు తెలుసుకుంటామని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. చదువులో చురుగ్గా ఉండేవాడని, స్నేహితులతో కూడా కలివిడిగా ఉండేవాడని, ఎలాంటి ఆరోగ్య సమస్యలూ లేవని అన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. పోలీసులతోపాటు తాము కూడా ఇంటర్నల్ విచారణ చేయనున్నట్టు చెప్పారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ సందర్శన

ఎమ్మెల్యే పాయల్ శంకర్ రిమ్స్‌లో విద్యార్థి మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షల షెడ్యూల్ ముందు రావడంతో సాహిల్ ఆందోళన చెందాడని తోటి విద్యార్థులు చెప్పినట్టు ఎమ్మెల్యే తెలిపారు. వసతిగృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

రిమ్స్‌లో వసతులపై బిఆర్ఎస్‌పి నాయకుల ఆవేదన

విద్యార్థి ఆత్మహత్యపై బిఆర్ఎస్‌పి జిల్లా కన్వీనర్ శివకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశాడు. ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులకు ఆదిలాబాద్ మెడికల్ కళాశాలలో రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బాయ్స్ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థి సూసైడ్ చేసుకున్న గదితో పాటు హాస్టల్లోని వివిధ విభాగాలను పరిశీలించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణం కాలేజీలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులు కావాల్సిన కనీస వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట విజ్జగిరి నారాయణ, సాజిదొద్దీన్, బుట్టి శివ, వాఘ్మారే ప్రశాంత్ ఉన్నారు.

జలసౌధ ఎదుట అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం జలసౌధ ఎదుట అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఐదు నెలలుగా తమకు జీతాలు చెల్లించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ అవుట్ సోర్సింగ్ జెఎసి కమిటీ అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ మహమ్మద్, నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పులి లక్ష్మయ్య మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించడంలేదని అన్నారు. ప్రతినెలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఖర్చులు, ఇంటి అద్దె తదితర అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం వంటి చర్యలు మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. జొమాటో, స్విగ్గి లాంటి ఉద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపించకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ ఉద్యోగులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రాబోయే కాలంలో ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజశేఖర్, సురేంద్రకుమార్, నాగేందర్, మహమ్మద్ రయీస్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి ప్రతీక నారాయణ రెడ్డి

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

ప్రజాశక్తి కల్చరల్

విఖ్యాత కవి డాక్టర్ సి నారాయణ రెడ్డి భారతీయ సంస్కృతికి ప్రతీక అని ఆయన విశ్వంభర కావ్యం నాగరికత బుద్ధుడి నుంచి గాంధీ వరకు జరిగిన పరిణామ క్రమం తెలుపుతుంది అని చెప్పారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ నిర్వహణలో డాక్టర్ సి నారాయణ రెడ్డి 94 వ జయంతి సందర్భంగా విశ్వంభర పేరిట డాక్టర్ నారాయణ రెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం అస్సామీ కవి నీలం కుమార్ కు ప్రదానోత్స సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న జిష్ణు దేవ్ వర్మ పురస్కారంగా ఐదు లక్షలతో పాటు జ్ఞాపిక ప్రశంసా పత్రం నీలం కుమార్ కు బహుకరించి మాట్లాడారు. సాహిత్యం సమాజిక జాతీయ సంస్కృతికి ప్రతిబింబం అన్నారు కవిత్వం హృదయ లయ బద్ధమైన హదయ స్పందనలు అని చెప్తూ నారాయణ రెడ్డి మానవీయ విలువలతో లయ బద్ధం ఇన కవిత్వం రాసారని వివరించారు. సాంస్కృతిక సంపదకు నెలవైన అస్సాం కవి నీలం కుమార్‌ను పురస్కారమునకు ఎంపికచేసి తెలంగాణ నేల పై ప్రదానం చేయడం జాతీయ సమైక్యతకు నిదర్శనమని అన్నారు. నీలం కుమార్ తన స్పందన ప్రసంగం లోసాహిత్యం కుళ్లిన సంకుచిత ఆలోచనలు, కుళ్లిన అననుకూల భావనల నుంచి విముక్తి కలిగించేది అన్నారు. జీవితంలో ఎదురైన సంఘటనలు అనుభవాలు నా కవితలకు ప్రేరణ అని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఉప సభా పతి రామకృష్ణ రాజు మాట్లాడుతూ సినారే క్రమశిక్షణకు మారు పేరని అన్నారు. అయన పాటలే కాదు మనిషి కూడా ఆకర్షణీయమని చెప్పారు. విశ్రాంత పోలీసు ఉన్నత అధికారి ఆంజనేయ రెడ్డి తెలుగు జాతికి గర్వకారణం సి నారాయణ రెడ్డి అని వివరించారు. నారాయణ రెడ్డి రచన భలే శిష్యులు గ్రంథం గవర్నర్ ఆవిష్కరించారు. ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య నివేదిక సమర్పించగా డాక్టర్ మోహన్ స్వాగతం పలికారు. వేదికపై వరెన్య క్రాంతి తదితరులు పాల్గొన్నారు. తొలుత యశోద నృత్య రూప కల్పన చేసిన నారాయణ రెడ్డి రచించిన నాగార్జున సాగరం నృత్య రూపకం ప్రదర్శించారు.

మహిళా భద్రతకు కట్టుదిట్టమైన కఠిన చర్యలు

- సమిష్టి పోరాటంతోనే మానవ అక్రమ రవాణ నివారణ సాధ్యం
- సునీతాకృష్ణన్ పోరాటం అభినందనీయ : మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో మహిళల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. సమిష్టి పోరాటంతోనే మానవ అక్రమ రవాణ నివారణ సాధ్యమని నొక్కి చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్‌లో గల ఫ్యాప్సీ భవనంలో ప్రజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సీ.హెచ్.పంచాక్షరి, అడిషనల్ డీజీపీ మహేశ్‌భగవత్, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, తదితరులు పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణ తీరును వివరిస్తూ నృత్యప్రదర్శనలను, షార్ట్‌ఫిలిమ్‌లను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ప్రజ్వల ఫౌండేషన్ చైర్మెన్ సునీతా కృష్ణన్‌ను అభినందించారు. 32 వేల మంది అమ్మాయిలను వ్యభిచారం కూపం నుంచి ఆమె విముక్తి కల్పించారని కొనియాడారు. ఆమె బాటలో అమ్మాయిలు, మహిళల కోసం పనిచేస్తున్న ఆరుగురు ప్రముఖులను సన్మానించడం సంతోషకరమన్నారు. మానవ అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉందని చెప్పారు. ప్రాణాలకు తెగించి ఆ ముఠాపై పోరాటం చేస్తున్నవారి కృషిని కొనియాడారు. సమాజంలో కొందరు దుర్మార్గులు మహిళల శరీరాలతో వ్యాపారం చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాళ్ళతో వ్యాపారం చేసి ఆస్తులు కూడ పెట్టే వారికి తల్లి, అక్కజెళ్లెళ్లు లేరా? అని ప్రశ్నించారు. ఇంట్లో మహిళలను పెట్టుకుని, ఇతర మహిళలతో వ్యాపారాలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా రుణాలను ఇస్తున్నామనీ, వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నదని తెలిపారు. మహిళా సంఘం సభ్యులకు రూ.10 లక్షల ప్రమా బీమా, రెండు లక్షల లోన్ బీమా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదనీ, అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు.

నిరసన తెలుపుతున్న మూడ్ శోభన్ తదితరులు

యూరియాను అందుబాటులో ఉంచాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి కేంద్రం నుంచి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారని, మిగిలిన 4,23 లక్షల టన్నుల యూరియా ఏమయిందని ప్రశ్నించారు. రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన యూరియా, డిఎపి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. దొడ్డు రకం యూరియాను ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. నారుమళ్లు పోసుకుంటున్న ఆయకట్టు పరిధిలోని పొలాలకు ప్రభుత్వం వెంటనే ఎస్ఆర్‌సిపి కాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. బ్యాంకుల్లో వెనక్కి వెళ్లిన రుణమాఫీ డబ్బులను తిరిగి రైతులకు ఇప్పించి ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, సహాయ కార్యదర్శులు మార్టినేని పాపారావు, కందాల రమేష్, మలేది కోటయ్య, జిల్లా నాయకులు బొబ్బ ఉపేందర్ రెడ్డి, నిరుడు జలంధర్, జోగ్య నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.